1st Happy Work Anniversary Year

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు                తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 1   సంచిక : 333   ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్   మంగళవారం 4 మార్చి 2025   పేజీలు 8  : వెల 5/-   ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-


# కృష్ణా జలాల్లో అన్యాయం

- కేంద్రమంత్రితో భేటీ అనంతరం రేవంత్ రెడ్డి
- కేంద్రమంత్రితో పలు అంశాలను చర్చించామన్న ముఖ్యమంత్రి
- ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పిన రేవంత్ రెడ్డి
- బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఏపీ తీసుకెళుతున్న అధిక జలాలను ఆపాలని కోరాం
- కేంద్రం అత్యవసర జోక్యం చేసుకుని అన్యాయాన్ని ఆపాలి
- ఏపీ తీసుకెళుతున్న పదివేల క్యూసెక్కుల నీటిని అయిదువేలకు తగ్గిస్తామని కేంద్రమంత్రి చెప్పారు



**న్యూఢిల్లీ**

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కేంద్రమంత్రితో పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. కృష్ణా బేసిన్ నుండి ఏపీ ఎక్కువ నీటిని తీసుకుంటోందని ఆరోపించారు. ఏపీ ఎక్కువ నీటిని - మిగతా3లో



## ప్రధాని మోదీ సఫారీ..

- చేతిలో కెమెరా.. ముందు సింహం..
- మోదీకి ఎదురొచ్చిన సింహాలు..
- ఈ భూమిపై జీవవైవిధ్యం, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని
- ఈ భూమి అద్భుతమైన జీవవైవిధ్యాన్ని కాపాడటానికి మన అంకితభావాన్ని ప్రకటిద్దాం'
- గుజరాత్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



## టన్నెల్ లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురండి!

- తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు
- ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్
- పిల్ దాఖలు చేసిన నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్
- ప్రమాదం జరిగి పది రోజులవుతున్నా కార్మికుల ఆచూకీ లేదని వెల్లడి
- ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి

## అయోధ్య రామమందిరంపై ఉగ్రదాడికి ఐఎస్ఐ కుట్ర



- దాడి చేసేందుకు ప్రయత్నించిన పాకిస్థాన్ ఐఎస్ఐ ఉగ్రదాడిని భగ్నం చేసిన భారత్
- గుజరాత్, హర్యానా యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్
- పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్న ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్‌లో పట్టుబడ్డాడు.



## ముంచుకొస్తున్న ఎండలు

- మార్చి నుంచే ఎండలు దంచి కొట్టనున్నాయి
- ఏప్రిల్, మే నెలల్లో ఎండలు ఎలా ఉంటాయోనని చాలా మంది ఇప్పటి నుంచే బెంబేలెత్తిపోతున్నారు.
- ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా హీట్ వేవ్స్ వస్తాయని వాతావరణశాఖ అంచనా

# రంగంలోకి మీనాక్షి నటరాజన్

- కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యచరణ
- అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలు
- పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశం
- ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని సమాచారం.



**హైదరాబాద్**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెదక్, సాయంత్రం 5.00 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఆమె అధ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే బుధవారం ఉదయం 11.00 గంటలకు - మిగతా3లో

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా జమ్మికుంట ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్సు





**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి మార్చి 03**

గత ప్రభుత్వ హయాంలో జమ్మికుంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ భవన సదుపాయం నిధుల లేమితో పూర్తి కాక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అసంపూర్తిగా నిర్మితమైన ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తీసుకు రావాలని జమ్మికుంట ప్రాంత వాసులు అధికారులను వేడుకుంటున్నారు గత ప్రభుత్వ హయంలో జులై 4.2021 తేదీన మౌలిక పురపాలక శాఖ జమ్మికుంట వారి ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులు సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ప్రారంభించి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ నాన్ వెజ్ అండ్ వెజ్ కాంప్లెక్స్ నిరుపయోగంగా ఉందని ప్రస్తుతం అది వినియోగంలో లేకపోవడం తో రాత్రి వేళ అసాంఘిక కార్యకలాపాలకు



అడ్డాగా తయారై రాత్రి వేళ మందుబాబులు మరియు ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు దీనిపై ఉన్నతాధికారాలను వివరణ కోరగా పూర్తి స్థాయిలో నిధుల కొరత వల్ల 75 శాతం పనులు పూర్తయ్యాయని వంద శాతం నిధులు సమకూర్చితే చిరు వ్యాపారస్తులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు అయితే నిధుల లేమితో అప్పటి భవన కాంట్రాక్టర్ చేతులెత్తేయడంతో ఈ పరిస్థితి దాపురించిందని తెలిసింది ఇప్పటికైనా మూడు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న భవన సముదాయాన్ని పూర్తి స్థాయిలో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు అధికార పార్టీ నాయకులను ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు



# తెలంగాణ ముఖ్యమంత్రి మార్పు ఖాయం

- ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణలో కాంగ్రెస్ ఇంఛార్జి మారారన్న మహేశ్వర్ రెడ్డి
- ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్య
- డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యం

**హైదరాబాద్**

తెలంగాణలో నాలుగు స్తంభాలాటగా మంత్రి వర్గం నడుస్తోందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ క్యాబినెట్ లో కలహాలు, కథలు కథలుగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఈ ఆగస్టు వరకూ తెలంగాణలో - మిగతా3లో

## క్రికెట్ ఆటలో మల్లాపూర్ మండల

# ఆటగాళ్ళు ఉన్నత స్థాయికి ఎదగాలి






**టి పిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు**

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి మార్చి 03:** మల్లాపూర్ మండలంలోని క్రికెట్ ఆటగాళ్లు అత్యున్నత ప్రదర్శన చూపిస్తూ క్రికెట్ ఆటలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నట్లు టి పిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు గత కొద్దిరోజుల నుండి జరుగుతున్న మల్లాపూర్ మండల ప్రీమియర్ లీగ్ ఐపిఎల్ -3 వ సీజన్ చివరి దశకు చేరుకోవడంతో సోమవారం రోజున నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా కల్వకుంట్ల సుజిత్ రావు పాల్గొన్నారు. హెూరాహెూరి గా సాగిన ఈ మ్యాచ్ లో స్టార్ ఇ ఎన్ టి హాస్పిటల్ టీం పైన సామ నైట్ రైడర్స్ టీం గెలవడం జరిగింది. అనంతరం సుజిత్ రావు మాట్లాడుతూ మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ ఐపిఎల్ నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులకు మరియు టీం యాజమాన్యం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. యువతలో క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు ఎంపీఎల్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. ఇది కేవలం మండల స్థాయిలోనే కాకుండా రానున్న రోజుల్లో నియోజవర్గ స్థాయికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమం లో ఎంపియల్ చైర్మన్ మహబూబ్ ఖాన్, టీం యజమానులు పుల్లూరి రాము రఫీ,గడ్డం శ్రీను, కనుక సంజీవ్, బద్దం శేఖర్, రాజేందర్, యండి షకీల్, గౌతమ్,సామ రాకేష్, ఆర్గనైజర్స్ బండి స్వామి గౌడ్,గుండేటి శ్రీను,మేకల సతీష్,ముసక్కరి రాకేష్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, రుత్త నారాయణ, జిల్లా సేవా దళ్ అధ్యక్షులు అందె మారుతి జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ కూన రాకేష్, ఆటగాళ్ళు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఈటల చొరవతో రైల్వే స్టేషన్ లో

# ఫుట్ ఓవర్ నిర్మాణానికి స్థల పరిశీలన








**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి మార్చి 03:** దశాబ్ద కాలంగా పరిష్కారానికి నోచుకోని జమ్మికుంట రైల్వే స్టేషన్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, అసంపూర్తిగా నిలిచిపోయిన ఉప్పల్ ఆర్ వో బి, భావు పేట నూతన ఆర్ వో బి నిర్మాణానికి మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చొరవతో పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఇటీవల రైల్వే అధికారులకు జమ్మికుంట రైల్వే స్టేషన్ లో నెలకొన్న సమస్యలపై రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని చేసిన సూచనలు పై సోమవారం రామగుండం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మనోజ్ కుమార్ గుప్తా బృందం జమ్మికుంట రైల్వే స్టేషను సందర్శించింది. కొత్తపల్లి జమ్మికుంట పట్టణాన్ని అనుసంధానించే ఫుట్ ఓవర్ సౌకర్యం లేక గ్రామస్థులు అదనంగా మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఫలితంగా గ్రామస్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్న తీరును అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో స్థల పరిశీలనకు ఇంజనీరింగ్ అధికారులు స్థానిక బిజెపి నాయకులు, కొత్తపల్లి గ్రామస్థులతో సమస్యపై చర్చించి అనువైన స్థల పరిశీలన చేశారు. ఫుట్ ఓవర్ తో పాటు కొత్తపల్లి వైపు టికెట్ బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎస్కే లేటర్ సౌకర్యం కల్పించాలని కోరగా అధికారులు తదనుగుణంగా మ్యాప్ ను సిద్ధం చేశారు. ఈ మేరకు ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ లో తమ దృష్టికి వచ్చిన సమస్యలతో పాటు ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేస్తామని, అదే విధంగా బావుపేట ఆర్ఓబి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు చెప్పారు. ప్రతిపాదనలు రూపొందించిన అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకై తయారు చేసిన ప్రతిపాదనలు అందజేయనున్నట్లు వివరించారు. సిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ను కలిసిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్ ,మోతే స్వామి, ఇటికాల స్వరూప, పల్లపు రవి, నిరుపారాణి, స్వరూప ఇనుగాల రత్నాకర్, రాకేష్ ఠాకూర్, గుర్రం పరుశురాం లతో పాటు కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి సలీం పాషా కొత్తపల్లి గ్రామస్థులు ఉన్నారు.

# ప్రధాని మోదీ సఫారీ..



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ జాతీయ ఉద్యానవనంలో జంగిల్ సఫారీని ఆస్వాదించారు. ఆదివారం రాత్రి గిర్ జాతీయ ఉద్యానవనంలో ఉన్న రాష్ట్ర అటవీ శాఖ అతిథి గృహం సింగ్ సదన్‌కు ప్రధాని మోదీ చేరుకున్నారు. రాత్రి విశ్రాంతి తర్వాత సోమవారం ఉదయం జంగిల్ సఫారీకి వెళ్ళారు. ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ సోమనాథ్ ఆలయంలో ప్రార్థనలు చేశారు.

**మోదీకి ఎదురొచ్చిన సింహాలు..**

ప్రధాని మోదీ సఫారీలో వెళ్తుండగా నేషనల్ పార్క్‌లో సింహాలు సూర్యరశ్మిని ఆస్వాదిస్తూ కనిపించాయి. ఆ దృశ్యాలను తన చేతిలోని కెమెరాలో బంధిస్తూ ముందుకు సాగారు. మధ్యలో ఒకచోట జీపు ఆపించి ప్రధానమంత్రి పలాష్ పువ్వులు కోశారు. వసంతకాలంలో మాత్రమే ఈ పువ్వులు విరబూస్తాయి. ఈ విశేషాలను చెప్తూ వన్యప్రాణులను సంరక్షించి, వాటి వైవిధ్యాన్ని కాపాడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**జాతి భవిష్యత్తు మీ చేతుల్లోనే..**

ఈ భూమిపై జీవవైవిధ్యం, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 'ఈ రోజు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ఈ భూమి అద్భుతమైన జీవవైవిధ్యాన్ని కాపాడటానికి మన అంకితభావాన్ని ప్రకటిద్దాం' అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యులు అవ్వాల్సిన అవసరం ప్రధాని పేర్కొన్నారు. ఈ జాతుల భవిష్యత్తును రక్షించండి. వన్యప్రాణులను కాపాడటంలో భారతదేశం చేస్తున్న కృషిని చూసి గర్విస్తున్నట్లు తెలిపారు.

**ప్రాజెక్ట్ లయన్ కోసం.. రూ.2900 కోట్లు..**

గిర్ జాతీయ ఉద్యానవనంలో ఆసియా సింహాలకు సంబంధించిన ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2900 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధి ద్వారా ఆసియా సింహాల సంరక్షణ పనులు జరుగుతాయి. ప్రస్తుతం ఆసియా సింహాలు కేవలం గుజరాత్‌లోనే ఉన్నాయి. ఇవి 9 జిల్లాల్లోని 53 తాలూకాల్లో దాదాపు 30 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయి. జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియాలో వన్యప్రాణుల కోసం 'జాతీయ రిఫెరల్ సెంటర్' కూడా నిర్మిస్తున్నారు. అలాగే, వన్యప్రాణులను ట్రాక్ చేయడానికి గిర్ నేషనల్ పార్క్‌లో ఒక పర్యవేక్షణ కేంద్రం, ఆసుపత్రిని నిర్మించారు. లయన్ సఫారీ ఆస్వాదించాక జాతీయ వన్యప్రాణి బోర్డు ఏడవ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. జాతీయ వన్యప్రాణి బోర్డులో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, ప్రతినిధులు, వన్యప్రాణి అధికారులు, రాష్ట్ర కార్యదర్శులు సహా 47 మంది సభ్యులు ఉన్నారు. సమావేశం తర్వాత, ప్రధాని మోదీ గిర్ జాతీయ ఉద్యానవన మహిళా ఉద్యోగులతో కూడా సమావేశమయ్యారు.

## ప్రజల చేతిలోనే ఆరువేల కోట్లు

**ముంబై :** నకిలీ కరెన్సీ, అసాంఘిక శక్తుల చేతుల్లో భారీగా నగదు నేపథ్యంలో కేంద్రం 2000 రూ.500, రూ.1000 నోట్లు రద్దు చేసింది. వాటి స్థానంలో కొత్తగా రూ.2 వేల నోట్లు ముద్రించింది. అయితే ఈ నోట్లు కూడా అక్రమాలకు కారణం అవుతుండడం, బ్లాక్ చేస్తుండడంతో 2023, మే 19న రూ.2 వేల నోట్లు ఉప సంహరించుకుంటున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నోట్లు ఉన్నవారు బ్యాంకులో డిపాజిట్ చేయాలని తెలిపింది. ఆర్‌బీఐ లెక్కల ప్రకారం ఇప్పటికీ రూ.2 వేల నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2,000 నోట్లలో 98.18% (అంటే దాదాపు రూ. 3.49 లక్షల కోట్లు) బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి వచ్చాయి. అయితే, ఇంకా ప్రజల వద్ద రూ. 6,471 కోట్ల విలువైన రూ. 2 వేల నోట్లు ఉన్నాయని ఆర్‌బీఐ తెలిపింది.

మొత్తం విలువ (మే 19, 2023 నాటికి): రూ. 3.56 లక్షల కోట్లు

తిరిగి వచ్చిన విలువ (మార్చి 1, 2025 నాటికి): రూ. 3.49 లక్షల కోట్లు (98.18%)

ప్రజల వద్ద మిగిలిన విలువ: రూ. 6,471 కోట్లు ఈ రూ. 2 వేల నోట్లు ఇప్పటికీ చట్టబద్ధమైన కరెన్సీగా (లీగల్ టెండర్) కొనసాగుతున్నాయి. అంటే, వీటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చు లేదా బ్యాంకుల్లో జమ చేయవచ్చు. ప్రజలు ఈ నోట్లను ఆర్‌బీఐ 19 ఇష్యూ ఆఫీసులలో జమ చేయవచ్చు లేదా ఇండియా పోస్ట్ ద్వారా ఆర్‌బీఐ ఆఫీసులకు పంపి తమ బ్యాంక్ ఖాతాల్లో జమ చేయించుకోవచ్చు.రూ.2 వేల నోట్లు ఉప సంహరణ తర్వాత నోట్ల మార్పిడి లేదా డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం కల్పించింది. తర్వాత అక్టోబర్ 7 వరకు గడవు పొడిగించింది. ఆ తర్వాత ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే నోట్లు స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులకు చేరినట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఇప్పటికీ నోట్లు ఉన్నవారు రిజర్వు బ్యాంకు రీజినల్ ఆఫీజుల్లో లేదా పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపాలని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్పూర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగడ్, చెన్నై, గౌహటి, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లఖన్‌పూర్, ముంబై, నాగ్‌పూర్, ఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీ ప్రాంతీయ కార్యాలయాల్లో డిపాజిట్ చేయవచ్చు.

## అయోధ్య రామమందిరంపై ఉగ్రదాడికి ఐఎస్ఐ కుట్ర



**గాంధీనగర్:** అయోధ్య రామమందిరంపై ఉగ్రదాడి చేసేందుకు ప్రయత్నించిన పాకిస్థాన్ ఐఎస్ఐ ఉగ్రదాడిని భారత్ భగ్నం చేసింది. గుజరాత్, హర్యానా యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్ నిర్వహించింది. ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగంగా హర్యానాలో ఉగ్రవాది రెహ్మాన్‌ను అరెస్ట్ చేసింది. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్న ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్‌లో పట్టుబడ్డాడు. భద్రతా సంస్థల సమాచారం మేరకు.. ఐఎస్ఐ సంస్థ అబ్దుల్ రెహ్మాన్ ద్వారా అయోధ్య రామ్ మందిరంపై దాడి చేయించేందుకు ప్లాన్ చేసింది. ఉగ్రదాడిలో భాగంగా అబ్దుల్ రెహ్మాన్ రామమందిరంపై రెక్కీ నిర్వహించాడు. సమాచారాన్ని సేకరించి ఐఎస్ఐకి చేరవేర్చాడు. అనంతరం, అబ్దుల్ రెహ్మాన్ ఫైజాబాద్ నుంచి ట్రైన్‌లో మొదట ఫరీదాబాద్ చేరుకున్నాడు. ఫరీబాదాబాద్‌లో హ్యాండ్ గ్రనేడ్‌లను సేకరించాడు. వాటిని తీసుకుని ట్రైన్ ద్వారా అయోధ్య వెళ్లాల్సి ఉంది. అనంతరం ఆ హ్యాండ్ గ్రనేడ్‌తో రామమందిరంపై దాడి చేసేలా ప్లాన్ వేశాడు. అంతకంటే ముందే దేశ భద్రతా సంస్థలు అందించిన సమాచారంతో గుజరాత్ ఏటీఎస్, ఫరీదాబాద్ ఏటీఎస్ స్క్వాడ్ అబ్దుల్ రెహ్మాన్‌ను అదుపులోకి తీసుకున్నాయి. అయోధ్యరామ మందిరంపై ఉగ్రదాడిని భగ్నం చేశాయి.

## ముంచుకొస్తున్న ఎండలు..



ఈ ఏడాది దేశంలో మార్చి నుంచే ఎండలు దంచి కొట్టనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇలా మార్చి నుంచే ఎండలు మండిపోతే ఇక ఏప్రిల్, మే నెలల్లో ఎండలు ఎలా ఉంటాయోనని చాలా మంది ఇప్పటి నుంచే బెంబేలెత్తిపోతున్నారు. దీనికితోడు ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా హీట్ వేవ్స్ వస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో వేసవి కాలంలో ఎదురయ్యే అనారోగ్య సమస్యల నివారణకు వైద్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. అవేమిటో ఇప్పుడు చూద్దాం.. రోజులో ఒకటి రెండుసార్లు ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)ని ఉపయోగించాలి. అలాగే నిమ్మరసం, మజ్జిగ /లస్సీ, పండ్ల రసాలతో పాటు ఇంట్లో తయారుచేసిన ఇతర పానీయాలలో కొద్దిగా ఉప్పు కలిపి తీసుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడే కాకుండా ఇంట్లో ఉన్నప్పుడు కూడా వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలి. అలాగే తప్పనిసరై బయటకు వెళ్లినప్పుడు ఎండ నుంచి రక్షణ పొందేందుకు గొడుగు, టోపీ, టవల్ వంటివి ఉపయోగిస్తూ నేరుగా శరీరానికి ఎండ తాకకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు వాతావరణానికి సంబంధించిన వార్తలను తెలుసుకోవాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా నడుచుకోవాలి. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు తప్పనిసరైతేనే బయటకు వెళ్లాలి. వేసవిలో ఉదయం వేళ కిటికీలు, కర్టెన్‌లను మూసివేయాలి. సాయంత్రం సమయంలో చల్లని గాలి లోపలికి వచ్చేవిధంగా కిటికీలను తెరిచివుంచాలి. శిశువులు, పిల్లలు, గర్భిణులు, ఆరుబయట పనిచేసేవారు, మానసిక అనారోగ్యం కలిగినవారు, శారీరకంగా అనారోగ్యంతో ఉన్నవారు, గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు వేడి వాతావరణంలోనికి వెళ్లినప్పుడు వారికి వడదెబ్బ తగిలే అవకాశం ఉంది. అలాంటివారు డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలి. అధిక ఉష్ణోగ్రతలు ఉన్న రోజుల్లో మధ్యాహ్నం 12:00 నుంచి 3:00 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లకుండా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఎండ ఎక్కువగా ఉండే సమయాల్లో వంట చేయడాన్ని తగ్గించాలి. ముందుగానే వంటపనులు పూర్తిచేసుకోవాలి. అలాగే వంట చేసే ప్రదేశంలో గాలి ఆడేందుకు తలుపులు, కిటికీలు తెరిచివుంచాలి. పార్క్ చేసిన వాహనాలలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివెళ్లకూడదు. ఎందుకంటే వాహనం లోపల ఏర్పడే ఉష్ణోగ్రత వారి ప్రాణానికే ప్రమాదం తీసుకొస్తుందనే సంగతిని గమనించాలి. ఎండల కారణంగా వికారం లేదా వాంతులు, తలనొప్పి, విపరీతమైన దాహం, మూత్రవిసర్జన తగ్గడం, వేగంగా శ్వాస తీసుకోవడం, అధికంగా గుండె కొట్టుకోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని వైద్యుడిని సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో అలరించిన ఫుడ్ ఫెస్టివల్






**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి మార్చి 03:** హుజురాబాద్ మండలం సింగపురంలోని వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ అందరిని అలరించింది. విద్యార్థులే స్వయంగా ఘుమఘుమలాడే రుచికరమైన వివిధ రకాల వంటలను వండి వడ్డించారు. పలు రకాల సాంప్రదాయ వంటకాలు ఆకట్టుకున్నాయి. వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి. ఎన్ హనుమకుమార్ మాట్లాడుతూ.. ఆహారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, మానవుల మనుగడకు ఆహారం ముఖ్యమని అన్నారు. ఆహారాన్ని వృధా చేయవద్దని, మంచి ఆహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందని అన్నారు. అందరికీ మంచి పోషకాహారం అందినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందిన జాబితాలో చేరుతుందని అన్నారు. మంచి ఆహారం ద్వారా రోగాలు దూరం అవుతాయని అన్నారు,ఆహారంలో అన్ని రకాల ప్రోటీన్లు తీసుకోవాలని సూచించారు,ఎలాంటి ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ లేకుండా సేంద్రీయ ఎరువులతో సాగు చేస్తున్న ఆర్గానిక్ పంటలకు ప్రస్తుతం ఎంత ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. మన దేశం అభివృద్ధి బాటలో ఉన్నప్పటికీ.. ఇప్పటికీ నిరుపేద వర్గాలకు ఆహారం అందరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోషకాహారానికి, సిరిధాన్యాలకు పూర్వవైభవం వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా మూడు శ్రీ కుమార్ ప్రధాన కార్యదర్శి గా మొగులుగాని మహేందర్



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి మార్చి 03:** మరిపెడ మండల కేంద్రం జర్నలిస్ట్ కాలనీలో సమావేశమైన మీడియా సభ్యులు నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బోడ నాగేందర్,అధ్యక్షులుగా మూడు శ్రీ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మొగులుగాని మహేందర్, కోశాధికారిగా డాక్టర్.భాష్యర్ణి శ్రీనివాస్ రాజు లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తప్పెట్ల సురేష్, బానోత్ ప్రవీణ్, గండి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా బాశిపంగు వెంకన్న, చిలువేరు ఉపేందర్, సమాచార కార్యదర్శి చింత వెంకన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ శ్రీనివాస్, ఈసీ మెంబర్ లుగా దేవరశెట్టి లక్ష్మీనారాయణ, పులుసు సతీష్, షేక్ యాకుబ్, ఎండీ అఫ్జల్ ఖాన్, అలువాల ఉమేష్, లు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా గాడి పెల్లి శ్రీశైలం, గంధసిరి రవి వ్యవహరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీ కుమార్ మాట్లాడుతూ మా కమిటీ ఎన్నికకు సహకరించిన మీడియా మిత్రులు కు ధన్యవాదాలు తెలిపారు
అలాగే జర్నలిస్టుల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ వారి శ్రేయస్సు కోసం పాటు పడతామని తెలిపారు.

## రంగనాథ స్వామిని దర్శించుకున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి మార్చి 03:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో వెలసిన రంగనాథ స్వామి ఆలయంలో రంగనాథ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి. ముందుగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చిన్నారెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు యాదవ్,టౌన్ అధ్యక్షుడు గోవిందు, కంబాళాపురం ఎంపీటీసీ ఎల్లస్వామి,మండల ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్టు ప్రణయ్ ముదిరాజ్ బర్త్ డే వేడుకలు







**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి మార్చి 03:** టీయూడబ్ల్యూజే - ఐజేయు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ వైస్ అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు ప్రణయ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీం పాషా లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకు ను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని ప్రణయ్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాధవరెడ్డి,ధూపం ప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు దొడ్ల శ్రీనివాస్,కోశాధికారి వరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యాసిన్,కార్యదర్శి సాద నరేష్,కార్యవర్గ సభ్యులు శంకర్, మహేందర్, జర్నలిస్టులు భూమేష్, విజయ్ ప్రవీణ్ నర్సింహా సాగర్,ప్రవీణ్ కుమార్, శశికాంత్,షఫీ,షకీల్, బసవరాజు, ప్రభాకర్ రెడ్డి, సాల్వదర్, సీనియర్ జర్నలిస్టు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి తెగలను ఎస్టిలో ఎబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన చేయాలి

తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి మార్చి 03:** ఆదివాసి తెగలను గుర్తించి ఎస్టిలో ఎబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ లోని ఆ సంఘం కార్యాలయంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ..అత్యధికంగా జనాభా కలిగి ఉన్న లంబాడీల ను కోయ, గోండులు ను పరిగణలోకి తీసుకొని ఎస్టీ వర్గీకరణ జరిగితే ఆదివాసి ఎరుకలకు అన్యాయం జరుగుతుందని రాజు పేర్కొన్నారు. విద్యా ఉద్యోగ పరంగా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందని ఆదివాసి ఎరుకలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలకు అనుగుణంగా రిజర్వేషన్ ఫలాలు 10 సంవత్సరాలు కొనసాగాలని రాజ్యాంగం లో పొందుపరిచి ఉన్నదన్నారు. అదే రాజ్యాంగంలో 10 సంవత్సరాల లోపు అభివృద్ధి చెందని తెగలను గుర్తించి మళ్లీ పది సంవత్సరాలు రిజర్వేషన్ పొడిగించి వారి అభివృద్ధికి తోడ్పడాలని రాజ్యాంగం చెబుతుందని రాజు గుర్తు చేశారు. రాజ్యాంగ ఫలాలు అధికంగా అనుభవిస్తూ..అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న లంబాడీల ను, కోయ, గోండు తెగలను ఎస్టీ తెగల తో కలిపి ఎస్టిలో ఎబిసిడి వర్గీకరణ చేస్తే ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదని ఎరుకల, తోటి, చెంచు, నక్కల, కమ్మర తెగలు నష్టపోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగం సుప్రీంకోర్టు సూచించిన సామాజిక ప్రాథమిక సూత్రాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందని ఆదివాసి తెగలను గుర్తించి మరియు అన్ని విధాలుగా ఆలోచించి ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజు డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ లో జరిగే ప్రపంచ అందాల పోటీలను వ్యతిరేకించండి



... పిఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి ఆర్ సీత

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 03:** మహిళలను అంగడి సరుకుగా చేసి పోటీల పేరుతో నిర్వహించే మార్కెట్ మాయాజాల అందాల పోటీలు పెట్టి తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవడానికి కార్పోరేట్ శక్తులు ప్రభుత్వాలు కలసి మహిళలను అన్ని రకాలుగా అణచివేతకు గురి చేయడానికే అందాల పోటీలు నిర్వహిస్తున్నారని హైదరాబాదులో మే 8 న జరిగే ఈ అందాల పోటీలకు వ్యతిరేకంగా అడ్డుకుంటామని ప్రగతి శీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సీత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 1 నుండి 8 వరకు గ్రామ గ్రామాన సభలు నిర్వహణలో భాగంగా సోమవారం యాదాద్రి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీత మాట్లాడుతూ పితృస్వామ్య భావజాల సమాజంలో మహిళలు నిత్యం అణచివేత హింసకు గురవుతున్నారని దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటినా స్త్రీ పురుషుల మధ్య సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం లేదని వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వ పాలనలో మూఢత్వ అంద విశ్వాసాలు పితృ స్వామిక భావాజాలం బలపడుతుందని బీజేపీ భావజాలమే వీటిని పెంచిపోషిస్తుందనడానికి హత్రస్ బిల్కిస్ బానో నిందితుల విడుదల లాంటి తదితర ఘటనలే సాక్షమని మండిపడ్డారు. మహిళ హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న మహిళా కార్యకర్తల పై రాజ్యం ఉపా చట్టాలను ఆపాదిస్తూ ప్రజాస్వామిక హక్కులను కాల రాస్తున్నారని మరోవైపు ఉచిత బస్సు ఇచ్చామని చెప్తూ మహిళల మధ్యనే గొడవలు పెడుతూ ఇచ్చిన మిగతా హామీలు అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆరోపించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై పోరాడాలని హైదరాబాద్ నగరంలో జరగబోయే అందాల పోటీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు) నాయకులు గడ్డం నిర్మల, పైస కిష్టమ్మ, బొంకూరి లక్ష్మీ, కొంగరి యాదమ్మ, గడ్డం మంజుల, తలారి జ్యోతి, మామిడాల లావణ్య, మామిడాల లక్ష్మీ, గందమల్ల దేవమ్మ, గందమల్ల పుష్ప, మామిడాల రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ




**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి మార్చి 03:** శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తో పాటు శేరిలింగంపల్లి చందా నగర్ ,యూసుఫ్ గూడ , పటాన్ చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి ఇందులో జోనల్ కార్యాలయంలో 3, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతి పత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందా నగర్ సర్కిల్ కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

## శారాజీపేటలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గా దూడల ప్రణయ్ మంత్రిగా జి సౌమ్య ఎమ్మెల్యేగా ఉషశ్విని జడ్పీ చైర్మన్ గా రచ్చ లలిత్రామ్ కలెక్టర్ గా నిఖిత ఆర్జెడి గా మౌనిక డిఇఓ గా అభినయ రెడ్డి ఎంఈఓ గా సాత్విక సర్పంచ్ గా అర్పిత లు వ్యవహరించగా 15 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు.

# ప్రభాస్, ప్రశాంత్ వర్మ సినిమాలో క్రేజీ హీరోయిన్..

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.





# ఎన్టీఆర్ 'డ్రాగన్' అంచనాలు మీ ఇష్టం..

ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో భారీ బడ్జెట్తో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. దీనికి 'డ్రాగన్' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇటీవల హైదరాబాద్లో 3000 మంది ఆర్టిస్టలతో షూటింగ్ మొదలుపెట్టారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంతో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన యలమంచిలి రవి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దర్శకుడు ఈ చిత్రం కోసం యునీక్ స్క్రిప్ట్ రెడీ చేశారని రవి చెప్పారు. భారీ బడ్జెట్తో రూపొందుతున్న ఈ చిత్రం ఎంత కలెక్ట్ చేస్తుంది అనడానికి స్కై ఈజ్ ద లిమిట్ అని చెప్పి సినిమాపై అంచనాలు పెంచేశారు. "ఇంటర్నేషనల్ స్థాయి కథ ఇది. మీరు ఎంతైనా ఊహించుకోండి. ఎన్ని అంచనాలైనా పెట్టుకోవచ్చు. అనుకున్న సమయానికి సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని రవి శంకర్ అన్నారు. ప్రశాంత్ నీల్ తారక్ కాంబో అనగానే సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇప్పుడు రవి శంకర్ చేసిన వ్యాఖ్యలతో సినిమాపై అంచనాలు రెట్టింపు చేశారు. ఇందులో తారక్ సరసన రుక్మిణీ వసంత్ కథానాయికగా నటించనుంది. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

## తెలుగులో క్రేజీ ఆఫర్ అందుకున్న డ్రాగన్ బ్యూటీ

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ రెస్పాన్స్ తో దూసుకుపోతున్న సినిమా డ్రాగన్. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ సినిమా కయాదు లోహర్ హీరోయిన్. ఈ సినిమాతోపాటు అటు హీరోయిన్ కయాదు లోహర్ సైతం చాలా ఫేమస్ అయ్యింది. ఈ చిత్రంలో డ్రాగన్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ ఒక హీరోయిన్ నటించగా.. సెకండ్ హీరోయిన్ గా కయాదు లోహర్ ఎంట్రీ అదిరిపోతుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ అడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి అలరించనుంది. టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ సినిమాలో ఈ బ్యూటీ హీరోయిన్ గా ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. విశ్వక్ సేన్, దర్శకుడు అనుదీప్ కె.వి కాంబోలో రాబోతున్న సినిమాలో కయాదు లోహర్ హీరోయిన్ గా ఎంపికైందని టాక్ వినిపిస్తుంది. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఫంకీ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు. ఇటీవల, కయాదు లోహర్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో తెలుగులో మాట్లాడుతున్న వీడియోను షేర్ చేసింది. అదే సమయంలో, అభిమానుల ప్రేమకు ఆయన కృతజ్ఞతలు కూడా తెలిపింది. ఈ వైరల్ వీడియోలో, తాను త్వరలో తెలుగు సినిమాలో నటిస్తున్నా అని తెలిపింది.






# నాని పిలకల లుక్.. మరో డిఫరెంట్ మూవీ

'దసరా' నుంచి రూట్ మార్చిన నాని.. మాస్ సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం 'హిట్ 3' చేస్తున్నాడు. రీసెంట్ గా నాని పుట్టినరోజు టీజర్ రిలీజ్ చేయగా అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు శ్రీకాంత్ ఓదెలతో తీస్తున్న 'ప్యారడైజ్' గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియో ప్రారంభంలోనే బూతులు కూడా ఉంటాయనే వార్నింగ్ ఇచ్చారు. 'ప్యారడైజ్' ప్రపంచం ఎలా ఉండబోతుందనే చూపించేశారు. వీడియో మొత్తంలో ఆ కాకుల రిఫరెన్సులు గట్టిగాన ఉన్నాయి. ఇది కడుపు మండిన కాకుల కథ.. జమానా జమానా కెల్లి నడిచే శవాల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పెంచి పోసిన ఓ జాతి కథ అంటూ సాగే డైలాగ్ ఆకట్టుకుంది. నాని ఫేస్ చూపించలేదు గానీ పిలకలు వేసుకుని, మెడలో చైన్లతో చేతిలో గన్స్ తో చాలా వైవిధ్యంగా ఉన్నాడు. ఇందులో నాని తల్లిపాత్రలో సోనాలి కులకర్ణి అనే సీనియర్ నటి కనిపించబోతుంది. ఒకప్పటి సికింద్రాబాద్ బ్యాక్ డ్రాప్ స్టోరీ ఇది. గ్లింప్స్ చూస్తుంటే బహుశా ఇందులో హీరోయిన్ పాత్ర ఉండకపోవచ్చునిపిస్తుంది. అనిరుధ్ మ్యూజిక్ కూడా డిఫరెంట్ గానే ఉంది. 2026 మార్చి 26న మూవీ థియేటర్లలోకి వస్తుందని ప్రకటించారు.